పరుగులో పోటీ పడుతున్న బాలికలు

ముగిసిన జూనియర్ అథ్లెట్ల ఎంపికలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక అల్లూరి సీతా రామరాజు క్రీడా మైదానంలో జిల్లా స్థాయి జూనియర్ అథ్లెట్ల ఎంపిక పోటీలు గురువారంతో ముగిశాయి. జిల్లా నలుమూలల నుంచి బాలబాలికలు తరలివచ్చారు. పరుగు, షాట్‌పుట్, లాంగ్ జంప్, హై జంప్ తదితర క్రీడాంశాల్లో అండర్-10 నుంచి 20 విభాగాల వరకు క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు కర్నూలు జిల్లా ఆదోని వేదికగా అక్టోబరు 2 నుంచి 4 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ అంతర్ జిల్లాల అథ్లెట్ల ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుళ్ల ప్రసాదరావు, దేవరపల్లి ప్రసాద్ తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరిద్దాం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి సూచించారు. స్థానిక న్యాయస్థానం ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మితో కలిసి బుధవారం న్యాయమూర్తి విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 10,577 రాజీయోగ్యమైన కేసులు గుర్తించామన్నారు. కక్షిదారులు నేరుగా లేదా న్యాయవాది ద్వారా న్యాయస్థానంలో సంప్రదించి కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. గత జులైలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 7,910 కేసులను రాజీ చేశామని పేర్కొన్నారు.

ఆకివీడు నగర పంచాయతీ

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్, విజయవాడ వారి సర్క్యులర్ నెం. 525/ఎస్ఇసి-ఎఫ్2/2026, తేది. 07-09-2026 అనుసరించి ఆకివీడు నగర పంచాయతీకి సంబంధించి మొత్తం 28 వార్డుల యొక్క డ్రాఫ్ట్ (34 No's) పోలింగ్ స్టేషన్ల యొక్క జాబితాను Annexure-I నందు ది. 10-09-2026 నాడు ముసాయిదాను ప్రచురించడమైనది. సదరు జాబితాను మున్సిపల్ కార్యాలయం నోటీసు బోర్డు నందు, కలెక్టరు ఆఫీసు, ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, వార్డు సచివాలయములు మరియు ఇతర కార్యాలయముల నందు ది. 10-09-2026వ తేది నుండి ప్రజలకు అందుబాటులో ఉంచడమైనది మరియు సదరు లిస్టుపై ఏమైనా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉన్న ఎడల ది. 11-09-2026 తేదిన సాయంత్రం 5-00 గంటలలోగా మున్సిపల్ కార్యాలయమునకు లిఖితపూర్వకముగా తెలుప వలసినదిగా పుర ప్రజలను కోరడమైనది.

సం/- మున్సిపల్ కమిషనరు, ఆకివీడు నగర పంచాయతీ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.**91609 49910**,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : **98482 49289**

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా** దిగువ సంతకందారు **భౌతిక స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1	**ఋణగ్రహీతలు/హామీదారులు:** మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీమతి వేగేశ్న అన్నపూర్ణ,** భర్త : వి. సూర్యనారాయణ రాజు, డి.నెం. 26-10-1/2, శ్రీరామపురం, భీమవరం, పశ్చిమగోదావరి - 534202. **హామీదారులు : 1. శ్రీమతి వేగేశ్న అన్నపూర్ణ,** భర్త : వి. సూర్యనారాయణరాజు, డి.నెం. 3-173, గాంధీనగర్, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, గణపవరం, పశ్చిమగోదావరి - 534198. **2. శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు,** తండ్రి : వి. సుబ్బరాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ప్లాట్ నెం. 02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి - 534204. **3. శ్రీ వత్సవాయి సుబ్బరాజు,** తండ్రి : శ్రీ వి. వెంకటపతి రాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ప్లాట్ నెం. 02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి - 534204. **డిమాండ్ నోటీసు తేది: 04-02-2023** **బకాయి మొత్తం: తేది. 03-02-2023 నాటికి రూ. 6,67,04,663/- + తేది. 27.06.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. **ప్రస్తుత బకాయి మొత్తం: తేది. 07-09-2026** నాటికి **రూ. 12,15,92,950/- + తేది. 08.09.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).
2	**ఋణగ్రహీతలు/హామీదారులు:** మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీ వత్సవాయి శ్రీనివాస రాజు,** తండ్రి: వి.సుబ్బరాజు, డి.నెం. 26-10-1/1, శ్రీరామపురం, భీమవరం, పశ్చిమగోదావరి - 534202.. **హామీదారులు : 1. శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు,** తండ్రి : వి. సుబ్బరాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ప్లాట్ నెం. 02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి - 534204. **2. శ్రీ వత్సవాయి లక్ష్మి సురేఖ,** భర్త : శ్రీ వి. శ్రీనివాస రాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ప్లాట్ నెం. 02, పెదమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి - 534204. **డిమాండ్ నోటీసు తేది: 04-02-2023** **బకాయి మొత్తం: తేది. 03-02-2023 నాటికి రూ. 6,60,91,734/- + తేది. 27.06.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. **ప్రస్తుత బకాయి మొత్తం: తేది. 07-09-2026** నాటికి **రూ. 11,98,45,525/- + తేది. 08.09.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :

లాట్-1: మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్‌నకు తనఖా పెట్టిన ఆస్తులు: ఆస్తి-1: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం. 26-10-1/2, ఆర్.ఎస్.నెం. 90/1&8 లోని 484 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ వత్సవాయి సుబ్బరాజు, తండ్రి: శ్రీ వి. వెంకటపతిరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం. 228/2017, తేది. 19.01.2017, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం. 6347/2018, తేది. 28.11.2018).** **హద్దులు: తూర్పు:** స్థలంలోకి దారి, **దక్షిణం:** వత్సవాయి శ్రీనివాసరాజు గారి స్థలం, **పడమర:** 40 అ॥ల మున్సిపల్ మాస్టర్ ప్లాన్ రోడ్డు, **ఉత్తరం:** కానుమూరి అచ్యుత సాయి ప్రసాద రామరాజు గారి టిన్ షెడ్.

ఆస్తి-2 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, పాత డి.నెం. 27-3-13, కొత్త డి.నెం. 26-10-1/1, ఆర్.ఎస్.నెం. 90/7&8 లోని 205 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ వత్సవాయి సుబ్బరాజు, తండ్రి : శ్రీ వి. వెంకటపతిరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం. 6481/2005, తేది. 22.10.2005, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం. 6347/2018, తేది. 28.11.2018).** **హద్దులు: తూర్పు:** నల్లపరాజు ఝాన్సీ లక్ష్మి బాయి గారి స్థలం, **దక్షిణం:** 6 అ॥ల వెడల్పు దారి, **పడమర:** రంకిరెడ్డి సుబ్బమ్మ మరియు ఇతరుల స్థలం, **ఉత్తరం:** అంగడాల శేష గిరిరావు గారి స్థలం.

ఆస్తి-3 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం. 26-10-1/1, ఆర్.ఎస్.నెం. 90/7&8 లోని 615 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు, తండ్రి : శ్రీ వి. సుబ్బరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం. 5019/2016, తేది. 16.08.2016, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం. 6347/2018, తేది. 28.11.2018).** **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తినకు దారి, **దక్షిణం:** వి. శ్రీనివాసరాజు గారి స్థలం, **పడమర:** ముదునూరి మురళీ కృష్ణరాజు & ఇతరుల స్థలం, **ఉత్తరం:** వత్సవాయి సుబ్బరాజు గారి ఆస్తి.

మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్‌నకు తనఖా పెట్టిన ఆస్తి : ఆస్తి-4 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం. 26-10-1/2, ఆర్.ఎస్.నెం. 90/1&8 లోని 484 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీమతి వత్సవాయి లక్ష్మి సురేఖ, భర్త : శ్రీ వి. శ్రీనివాసరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం. 2924/2013, తేది. 15.07.2013, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం. 1731/2022, తేది. 28.02.2022).** **హద్దులు: తూర్పు:** సిద్ధాని భద్రయ్య & సన్స్ గారి ఆస్తి, **దక్షిణం:** హక్కుదారులకు సంబంధించిన ఆస్తి, **పడమర:** 40 అ॥ల మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** చెరువు నాగేంద్ర మరియు ఇతరుల ఆస్తి.

పైన తెలిపిన ఆస్తి నెం. 1, 2, 3 & 4ల మొత్తం విస్తీర్ణం 1788 చ॥గ॥లకు హద్దులు : ఉత్తరం : కనుమూరి అచ్యుత సాయి ప్రసాద్ రామరాజు గారి షెడ్, చెరువు నాగేంద్ర, వేమవరపు వెంకట నారాయణమ్మ, అంగడాల శేషగిరి రావు గార్లకు చెందిన స్థలం, **దక్షిణం:** 6" దారి మరియు హక్కుదారుని ఆస్తి, **తూర్పు :** ఝాన్సీ లక్ష్మీబాయి, సిద్ధాని భద్రయ్య సన్స్‌నకు చెందిన స్థలం, ఈ స్థలమునకు చెందిన దారి, **పడమర :** 40 అ॥ల మున్సిపల్ రోడ్డు.

రిజర్వు ధర : రూ. 4,96,00,000/- **ధరావత్తు : రూ. 49,60,000/-** **బిడ్ పెంపుదల : రూ. 50,000/-**

గమనిక : పైన పేర్కొన్న 4 ఆస్తులన్నీ ఒకే లాట్ గా మాత్రమే విక్రయించబడతాయి
(ఆస్తి నెం. 1,2&3 లు మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్ వారు తనఖా పెట్టినారు మరియు ఆస్తి నెం. 4 మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్ వారు తనఖా పెట్టినారు. ఆస్తి నెం. 4కు నేరుగా మార్గం లేదు మరియు ఆస్తి నెం. 1 నుండి 4 ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. అందుకే పై 4 ఆస్తులు ఒకే లాట్‌గా విక్రయించబడతాయి)

లాట్-2: మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్‌నకు తనఖా పెట్టిన ఆస్తి : ఆస్తి-5 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, రామాలయం దగ్గర, సమీప డి.నెం. 26-10-1, ఆర్.ఎస్.నెం. 90/2 లోని 459.80 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు, తండ్రి : వి. సుబ్బరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం. 3580/2014, తేది. 03.09.2014, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం. 1731/2022, తేది. 28.02.2022).** **హద్దులు: తూర్పు:** వేగేశ్న వెంకట రామ కృష్ణ సుబ్బరాజు గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపాలిటీ రోడ్డు, **పడమర:** వెలగల నాగిరెడ్డి మరియు ఇతరుల యొక్క ప్రహరీ గోడ, **ఉత్తరం:** వత్సవాయి సుబ్బరాజు గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ. 1,54,00,000/- **ధరావత్తు : రూ. 15,40,000/-** **బిడ్ పెంపుదల : రూ. 50,000/-**

గమనిక : పైన తెలిపిన ఆస్తి నెం. 5 మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్‌నకు తనఖా పెట్టినారు.

ఇ-వేలం తేదీ : 29-09-2026 **సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:11-09-2026 నుండి 28-09-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login** & **https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220**, **Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.

2) బిడ్డర్లు గమనించవలసినది ఏమనగా, వేలంలో పాల్గొనే వ్యక్తి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడిన తర్వాత, డెట్ రికవరీ ట్రిబ్యునల్ (DRT) / అప్పెలేట్ ట్రిబ్యునల్ (DRAT) / హై కోర్టు / సుప్రీం కోర్టు నుండి ఈ విషయంలో మంజూరు చేయబడిన స్టే / స్టేటస్ కో కారణంగా బ్యాంకుకు పంపిన వేలం విక్రయ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని / రిఫండ్ చేయాలని కోరే తదుపరి క్లెయిమ్ ఏదీ బ్యాంక్ ద్వారా స్వీకరించబడదు. విక్రయ ప్రక్రియను పూర్తి చేయడానికి మరియు పరిష్కారం కోసం బ్యాంక్ సంబంధిత వేదికలలో దీనిని తగిన విధంగా సూచిస్తుంది.

3) విజయవంతమైన బిడ్డర్ ఆస్తిని తన పేరిట బదిలీ చేయడం కోసం అయ్యే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు, రుసుములు, GST మొదలైన అన్నీ అవసరమైన ఖర్చులను భరించాలి.

4) బకాయి ఉన్న విద్యుత్ ఛార్జీలు, నీటి కనెక్షన్ ఛార్జీలు, మునిసిపల్ పన్నులు, ఇతర భూమి మరియు భవన పన్నులు, సొసైటీ ఛార్జీలు, రుసుములు, GST మొదలైన అన్నీ చట్టబద్ధమైన / చట్టబద్ధం కాని బకాయిలను ఎవరికైనా చెల్లించడం అనేది కేవలం విజయవంతమైన బిడ్డర్ యొక్క ఏకైక బాధ్యత మాత్రమే.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ **https://baanknet.com** నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

తేది: 07-09-2026, ప్రదేశం: విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

విఘ్నాలు దాటితేనే.. వినాయకుడి పూజ..

నిబంధనలు అనుసరించడం తప్పనిసరి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే

వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని డీఎస్పీ బీహెచ్ వెంకటేశ్వర్లు సూచించారు. జంగారెడ్డిగూడెం డీఎస్పీ కార్యాలయంలో గురువారం ఆయన 'న్యూస్‌టుడే'తో ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉందని, దీనిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మద్యం తాగి ఊరేగింపుల్లో పాల్గొనడం, కవ్వింపు చర్యలతో ఎదుటి వారితో గొడవకు దిగడం వంటివి చేసే వారిపై క్రిమినల్ కేసులు పెడతామన్నారు. చవితి మండపాల వద్ద అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వినాయక చందా అంటూ రహదారులపై వాహనాలు నిలుపుదల చేయడం నేరమని, స్వచ్ఛందంగా చందాలు ఇస్తే తీసుకోవాలి తప్ప బలవంతపు వసూళ్లకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

దరఖాస్తు ఇలా చేయాలి...

నిర్వాహకులు http://ganeshutsav.net లోకి వెళ్లాక అప్లై హియర్ అనే ఐకాన్ పై క్లిక్ చేస్తే పోర్టల్ తెరుచుకుంటుంది. దరఖాస్తుదారుడు చరవాణి సంఖ్యకు వచ్చే ఓటీపీ నమోదు చేసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించాలి. అనంతరం ఉత్సవ కమిటీ పేరు, విగ్రహం పెట్టే ప్రదేశం, చిరునామాతోపాటు అందులో సూచించిన వివరాలు నమోదు చేయాలి. నిమజ్జనం తేదీ, ఊరేగింపు వివరాలు ఇచ్చిన తరువాత సబ్మిట్ చేస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు పరిశీలనకు వెళ్తోంది. అనంతరం స్థానిక పోలీసులు మండపం ఏర్పాటు ప్రదేశానికి వచ్చి అనుమతులు మంజూరు చేస్తారు. దరఖాస్తుదారుడు వెబ్‌సైట్‌లో అప్లికేషన్ స్టేటస్‌లో చరవాణి సంఖ్య నమోదు చేసి ఎన్‌వోసీతోపాటు నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ ని డౌన్‌లోడ్ చేసుకుని మండపాల వద్ద ప్రదర్శించాలి.

ఇవి పాటించాలి..

- ☛ వినాయక చవితి పందిళ్ల ఏర్పాటుకు ఎంచుకునే స్థలం వివాదాల్లో ఉండరాదు. స్థల యజమాని నుంచి నిరభ్యంతర పత్రాన్ని కమిటీ తీసుకోవాలి.
- ☛ పోలీసుల అనుమతి పొందిన తర్వాతనే మండపాలు ఏర్పాటు చేసుకోవాలి.
- ☛ ఉత్సవాలు ఎన్ని రోజులు జరుగుతాయి.. కార్యక్రమాల వివరాలు.. నిమజ్జనం తదితర అంశాలను పోలీసులకు వివరంగా చెప్పాలి.
- ☛ మండపాల వద్ద అధిక శబ్దాలు వచ్చే డీజేలు పెట్టి చుట్టుపక్కల వారికి ఇబ్బందులు కలిగించరాదు. డీజే బాక్సులు అద్దెకు ఇచ్చేవారు విధిగా పోలీసుల అనుమతి పొందాలి.
- ☛ మండపాలు, వినాయకుని ఆలయాల వద్ద విధిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.
- ☛ నిమజ్జనానికి వెళ్లేటప్పుడు చిన్న పిల్లలు, మహిళలను తీసుకువెళ్లడం ప్రమాదమని గుర్తించాలి.
- ☛ ప్రతిమల మెడలో విలువైన ఆభరణాలు ఉంచకుండా జాగ్రత్తలు పాటించడంతోపాటు, రాత్రి వేళల్లో మండపాలకు కాపలా ఉండాలి.
- ☛ విద్యుత్తు తీగలు కింద, ప్రమాదకర ప్రదేశాల్లో మండపాలు పెట్టకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి.

ఆనందంగా చేసుకోండి..

'వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ఆనందంగా నిర్వహించుకోవాలి. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో అశ్లీల నృత్యాలు, ఊరేగింపుల్లో హిజ్రాల నృత్యాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు. అవాంఛనీయ ఘటనలపై సంబంధిత పోలీస్ స్టేషన్లకు 112కు సమాచారం ఇవ్వండి.' అని డీఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు.

ముగిసిన హ్యాకథాన్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల వినూత్న ఆలోచనలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను ప్రదర్శించేందుకు హ్యాకథాన్ చక్కటి వేదిక అని విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ఎం. వేణు అన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026, అంతర్గత హ్యాకథాన్‌ను కళాశాలలో రెండురోజులపాటు నిర్వహించారు. గురువారం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మొత్తం 166 బృందాలు పాల్గొనగా వాటిలో 35 హార్డ్‌వేర్, 131 సాఫ్ట్‌వేర్ బృందాలున్నాయన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి ఆలోచనలకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ ఎం. శ్రీలక్ష్మి, వి.ఎస్.ఎన్. నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

మానసిక వైద్య నిపుణురాలు స్రితా కొవ్వూరిని సత్కరిస్తున్న నన్నయ వర్సిటీ ప్రిన్సిపల్ అశోక్ తదితరులు

ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు ఎదుర్కోవడంపై అవగాహన

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని తాడేపల్లిగూడెం పట్టణంలోని నన్నయ వర్సిటీ క్యాంపస్‌లో గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ టి. అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానసిక ఆరోగ్య నిపుణురాలు స్రితా కొవ్వూరి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యాభ్యాసంలో ఎదుర్కొనే ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, సవాళ్లను ఎలా అధిగమించాలో వారికి అవగాహన కల్పించారు. ఈ తరహా ప్రశ్నలను విద్యార్థులను అడిగి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం స్రితా కొవ్వూరిని సత్కరించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఊహించని ప్రమాదం.. ఆరిన ఇంటి దీపం

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి, మరో ఇద్దరికి గాయాలు

వెంకటలక్ష్మి (పాత చిత్రం)

ప్రమాదానికి గురైన కారు

తణుకు, న్యూస్‌టుడే: ఊహించని ప్రమాదం మూడేళ్ల చిన్నారికి తల్లిని దూరం చేసింది. వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన కారు ద్విచక్ర వాహనదారులను ఢీకొని రోడ్డుపై పల్టీలు కొడుతూ రహదారి పక్కనే ఉన్న కాలువపై నుంచి గాల్లో ఎగిరి అవతలి ఒడ్డున పడిన ఘటన సినిమా సన్నివేశాన్ని తలపించింది. తేతలి - దువ్వ మధ్యలో జాతీయ రహదారి-216ఏపై గురువారం చోటుచేసుకున్న ఈ ఘటనలో ఓ మహిళ మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు తణుకు పట్టణంలోని వీరభద్రపురానికి చెందిన మెరిపే వెంకటలక్ష్మి (38), భర్త ప్రసాద్, మూడేళ్ల కుమారుడు హేమచంద్రతో తాడేపల్లిగూడెం మండలం పడాలలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. అదే సమయంలో తణుకు పట్టణానికి చెందిన చీకటి శ్రీనివాసరావు, అతని భార్యతోపాటు మరో ముగ్గురితో కలిసి కారులో మద్ది ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారి కారు తేతలి- దువ్వ మధ్యలోని పెట్రోల్ బంకు వద్దకు వచ్చేసరికి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటలక్ష్మి గాల్లో ఎగిరి కారు కిందపడినట్లు స్థానికులు చెబుతున్నారు. భర్త ప్రసాద్‌కు, కారులో ఉన్న చీకటి శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలు కాగా, మరో ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

ట్రక్కు ఆటోలో.. తీవ్ర గాయాలపాలైన వెంకటలక్ష్మిని, ప్రసాద్‌ను ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు 108కు ఫోన్ చేయగా అందుబాటులో లేకపోవడంతో అటుగా వెళ్తున్న ట్రక్కు ఆటోను ఆపి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. 108 అందుబాటులో ఉంటే ఆమె బతికేదని పలువురు వాపోతున్నారు. తణుకు 108 వాహనం మూడు రోజుల కిందట మరమ్మతులకు గురై భీమవరం షోరూంలో ఉంది. ఇరగవరం వాహనం ప్రస్తుతం తణుకులో సేవలు అందిస్తోంది. ఈ వాహనం ఆ సమయంలో ఏలూరు వెళ్లింది. తాడేపల్లిగూడెం నుంచి వాహనం రావాల్సి ఉండటంతో ఆలస్యమైంది. ప్రసాద్ ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వెంకటలక్ష్మి, ప్రసాద్‌లు రహదారి పక్కనే ఆగి బిడ్డకు పాలు పట్టిస్తున్నారని.. ఈ క్రమంలో అదుపు తప్పి వేగంగా వచ్చిన కారు వారిని ఢీకొట్టినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

అమ్మ కావాలి.. ప్రసాద్, వెంకటలక్ష్మిలది రెండో వివాహం. ప్రసాద్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తుండగా, భార్య గృహిణి. వివాహమైన చాలా ఏళ్ల తర్వాత బిడ్డ జన్మించింది. వెంకటలక్ష్మికి కళ్లు సక్రమంగా కనిపించకపోయినా చిన్నారిని అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. తల్లి ఇక తిరిగి రాదని తెలియని ఆ పసికందు అమ్మ కావాలి అంటూ ఏడుస్తుండటం చూసి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది సైతం కన్నీటి పర్యంతమయ్యారు.

పెళ్లికి నిరాకరణ.. యువతి ఆత్మహత్య

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రేమికుడు వివాహానికి నిరాకరించడంతో మనస్తాపానికి గురైన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు కొత్తపేటకు చెందిన ఓ యువతి(21) తల్లిదండ్రులు, సోదరితో కలిసి నివాసముంటోంది. ఈమె భీమడోలు మండలం గుండుగొలనులోని పరిశ్రమలో హెచ్ఆర్‌గా పని చేస్తోంది. కొన్నాళ్లుగా అదే ప్రాంతానికి చెందిన యువకుడిని ప్రేమిస్తోంది. వివాహం చేసుకోవాలని కోరగా.. ప్రేమికుడు వాయిదా వేస్తూ వస్తున్నాడు. ఆమె ఒత్తిడి చేయడంతో పెళ్లికి నిరాకరించాడు. మనస్తాపానికి గురైన యువతి బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుంది. కాసేపటికి కుటుంబ సభ్యులు గమనించి సర్వజన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ ఆదేశానుసారం ఎస్సై మధు వెంకట రాజా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అయిదు పరివర్తకాలు ధ్వంసం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: దొంగలు పేట్రేగిపోతున్నారు. ఒకే రాత్రి అయిదు విద్యుత్తు పరివర్తకాలు ధ్వంసం చేసి రాగి తీగ అపహరించారు. పోలీసుల కథనం మేరకు.. గొల్లగూడెంలో బండి శివప్రసాద్, గంటా శాంతారావు, దాసరి శివకుమార్, బొల్లిన వెంకటేశ్వరరావు, మాణిక్యాంబ స్థానిక తాడిపూడి కాలువ సమీప పొలాల్లో వరి, ఆయిల్‌పామ్, పొగాకు సాగు చేస్తున్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేసుకున్న 25 కేవీఏ సామర్థ్యమున్న అయిదు విద్యుత్తు పరివర్తకాలను బుధవారం రాత్రి దొంగలు ధ్వంసం చేసి రాగి తీగ ఎత్తుకెళ్లిపోయారు. విద్యుత్తు శాఖ గొల్లగూడెం ఏఈ తలారి వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

16న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు సమావేశపు హాలులో ఈ నెల 16న ఉదయం 10 గంటలకు జడ్పీ స్థాయీ సంఘాలు, మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి సీఈవో జీవీకే మల్లికార్జునరావు తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షత వహిస్తారని చెప్పారు. వివిధ శాఖల ప్రగతిపై సమీక్షించనున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గొడవ ముదిరి.. కత్తిపోట్లు

అనంతపురం జిల్లా వాసి మృతి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఓ హోటల్‌లో పని చేస్తున్న ఇద్దరు కార్మికుల మధ్య కొన్ని రోజులుగా సాగుతున్న చిన్నచిన్న గొడవలు ముదిరి కత్తిపోట్ల వరకు వెళ్లింది. చివరకు ఒకరి ఆయువు తీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీనగర్‌లోని నిర్వహిస్తున్న ఓ హోటల్‌లో అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం చుక్కలూరుకి చెందిన కోనేటి గంగాధర్‌రావు (30), గుణ్ణంపల్లికి చెందిన ఏలూరు శివశంకర్ పని చేస్తున్నారు. అక్కడే ఒక గదిలో ఉంటున్నారు. 15 రోజుల నుంచి వీరి మధ్య చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 8న రాత్రి కూడా గొడవ జరిగింది. గంగాధర్‌రావును చంపేస్తానని శివశంకర్ బెదిరించారు. అక్కడితో ఆగకుండా ముందుగా సిద్ధం చేసుకున్న కత్తితో గంగాధర్‌రావుపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన గంగాధర్‌రావును హోటల్ యజమాని నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్యం చేయించి బుధవారం హోటల్ వద్దకు తీసుకొచ్చారు. ఈక్రమంలో గురువారం గంగాధర్‌రావు అస్వస్థతకు గురయ్యారు. యజమాని స్థానిక ఆర్ఎంపీ వైద్యుడితో వైద్యం చేయించారు. కొద్దిసేపటికి గంగాధర్‌రావు మరణించారు. ఘటనా స్థలాన్ని భీమడోలు సీఐ కృష్ణ, ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ పరిశీలించారు. నిందితుడు శివశంకర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

విద్యాశాఖలో మరో అధికారి సరెండర్

పాలకొల్లు, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అవినీతికి అడ్డాగా మారిన జిల్లా విద్యాశాఖలో మరో అధికారిపై గురువారం వేటు పడింది. జిల్లాలో ఓ ద్వితీయశ్రేణి ఉన్నతాధికారిని రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి సరెండర్ చేస్తూ.. ఆర్జేడీ నాగమణి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రైవేటు పాఠశాలల అనుమతుల జారీకి విద్యాశాఖలో కొందరు అధికారులు తొక్కుతున్న అడ్డదారులపై 'ప్రతి పనికీ బేరం.. వసూళ్ల పర్వం' శీర్షికన ఈనెల 3న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి ఈ ఉత్తర్వులు ఇచ్చారు. ఇదే అంశానికి సంబంధించి గతంలో డీఈవోగాను తర్వాత ఏడీగాను కొనసాగిన నారాయణను ఆగస్టు 28న ప్రధాన కార్యాలయానికి సరెండర్ చేశారు. దీనికి ముందు జిల్లాలోని ఇద్దరు ఎంఈవోలను సస్పెండ్ చేశారు. కొనసాగుతున్న విచారణలో ఇంకెవరిపై వేటు పడుతుందోనన్న భయం మరికొందరు అధికారులను వెంటాడుతోంది.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -110 రిటైల్ ధర 137 చికెన్ విత్ స్కిన్ - 212 చికెన్ స్కిన్‌లెస్ - 240.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 118, 126, 137 చికెన్ విత్ స్కిన్ - 224 చికెన్ స్కిన్‌లెస్ - 234.

బ్లాక్ సోల్జర్ ఫ్లై లార్వా ఉత్పత్తులతో లాభాలు

బీఎస్ఎఫ్‌పై అవగాహన కల్పిస్తున్న మల్లికార్జునరావు

ఉండి, న్యూస్‌టుడే: ఆక్వా, పౌల్ట్రీ రంగాల్లో ఉపయోగించే బ్లాక్ సోల్జర్ ఫ్లై(బీఎస్ఎఫ్) లార్వాల ఉత్పత్తులతో మంచి లాభాలు పొందొచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్. మల్లికార్జునరావు తెలిపారు. రాజమహేంద్రవరంలోని వ్యవసాయ డిగ్రీ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా ఉండి కృషి విజ్ఞాన కేంద్రాన్ని గురువారం సందర్శించారు. వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాలను పరిశీలించారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లికార్జునరావు మాట్లాడుతూ బ్లాక్ సోల్జర్ ఫ్లై యూనిట్‌లో లార్వా ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. కుళ్లిన పండ్లు, కూరగాయలు, ఇతర వ్యర్థాలతో లార్వా ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఒక్కొక్క పురుగు రూపాయికి మించి ధర పలుకుతోందన్నారు. చేపలు, రొయ్యలు, కోళ్ల పెంపకంలో తక్కువ ఖర్చుతో మేలు రకం మేత అందించవచ్చని వివరించారు. ఈరకమైన యూనిట్ల స్థాపనపై త్వరలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

99 రోజులకు రూ.64.93 లక్షలు

మద్ది క్షేత్రంలో హుండీల ఆదాయం లెక్కింపు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హుండీల ఆదాయం లెక్కింపు నిర్వహించారు. జిల్లా దేవాదాయ శాఖాధికారి కూచిపూడి శ్రీనివాసు ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ రాజాన సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయంలోని హుండీలను తెరిచి సిబ్బంది లెక్కించారు. 99 రోజులకు 64,93,560 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ధూళిపాల ప్రభాకరరావు, దూనబోయిన నారాయణమూర్తి, తిరుమలశెట్టి నాగ వరలక్ష్మి అనీల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజారామ్మోహన్‌రాయ్

కార్మిక సమస్యలపై చలో దిల్లీ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక విధానాలను వ్యతిరేకిస్తూ డిసెంబరులో జరగనున్న చలో దిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. రాజారామ్మోహన్‌రాయ్ పిలుపునిచ్చారు. గురువారం భీమవరం యూటీఎఫ్ కార్యాలయంలో సీఐటీయూ నాయకుడు కర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపా అధికారంలోకి వచ్చిన 12 ఏళ్ల కాలంలో ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించిందని, కనీస వేతనాలు మొదలు అన్ని రకాల సమస్యలను పక్కన పెట్టిందన్నారు. బ్యాంకు, ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలకు సీఐటీయూ మద్దతు ఇస్తుందన్నారు. రైసు మిల్లు కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, పంచాయతీ కార్మికుల, జట్టు కార్మికులు సమస్యలపై సమావేశంలో చర్చించారు. నాయకులు పీవీ. ప్రతాప్, కె. ఝాన్సీలక్ష్మి, సీహెచ్. లక్ష్మి, డి. కల్యాణి, ఎస్. వెంకటేశ్వరరావు, ఎం. ఆంజనేయులు, సత్యనారాయణ, రామకృష్ణ హసీనా, రంగారావు పాల్గొన్నారు.

కలెక్టర్ల సదస్సును కలెక్టరేట్ నుంచి వీక్షిస్తున్న అధికారులు

ముఖ్యమంత్రి సదస్సులో కలెక్టర్ నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో కలెక్టర్ నాగరాణి పాల్గొన్నారు. సదస్సును కలెక్టరేట్ నుంచి డ్వామా పీడీ అప్పారావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి దోసిరెడ్డి, సమాచారశాఖ ఏడీ మోహనరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు వీక్షించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

HEALTH & CARE

వినాయక చవితి శుభాకాంక్షలు
RK రుమటాలజీ మరియు ఇమ్యూనాలజీ సెంటర్ రుమటాలజీ క్లినిక్
12-09-2026 2వ శనివారం రోజు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సీసీసీ ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద 94929 41177 95020 67205
13-09-2026 2వ ఆదివారం రోజు కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 11 AM to 6 PM 95502 56263 94929 41177
డా. వి.రామకృష్ణం నాయుడు M.D., D.M. (Rheumatology, NIMS, Hyd)
Vishakhapatnam-2
Cell: 94929 41177

REAL ESTATE

HOUSE FOR SALE

తణుకు మం॥ వేల్పూరు బైపాస్ ప్రక్కన 360 చ॥గ॥ స్థలంలో తూర్పు ఫేసింగ్ బిల్డింగ్ (560Sft) అమ్మకము. Cont: 99667 11078, 93904 20996.

JOBS

TATA కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. జీతం 50000+ఇన్సెంటివ్, అర్హత ఏదైనా డిగ్రీ. 9908985109.

ఒమేగా హాస్పిటల్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 20K. ✆ 89776 39662, 89776 39663

WANTED
AC TECHNICIANS
- AC Installation & Service Exp.
- Electrical Knowledge (Basic)
- Troubleshooting Skills
- 2 Wheeler Driving License (Preferable)

HELPERS
- Willing to Learn
- Responsible & Hard Working
- Basic Knowledge in Enough

CHINNI BALA SAI AIR Conditioners
Dwaraka Hospital Road, RR Pet, Eluru.
Ph: 9700889881

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ. 5.75 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS